# మనస్థాపంతో వ్యక్తి మృతి



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 16: దుబ్బాక గ్రామానికి కంబాలపల్లి అంజయ్య చిన్న కొడుకు అయిన కంబాలపల్లి సాయి చరణ్ వయస్సు:23 సంవత్సరాలు ఇంటర్ వరకు చదవి ఏమి పని చేయక ఇంట్లో ఉండటం తో తన తండ్రి ఏదైనా పని చేసుకోమని మందలించ గా అట్టి విషయమై తన కొడుకు మనస్తాపం చెంది తేది 15.06.2026 రోజు రాత్రి అందజ 08.30 గంటల సమయం లో తన పాత ఇంట్లో ఎవరు లేనిది చూసి చిరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయినాడు అని పిర్యాదు రావడం తో అక్కడనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై డి. నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపినారు.

# సూర పాపయ్య దేవుని గడ్డ కాడ మొరం మరమ్మతు కార్యక్రమం

- చిన్నకొర్పోల్ ఉప సర్పంచ్ తోగరు వెంకన్న





తొలి అక్షరం/నెక్కొండ జూన్ 16: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పొల్ గ్రామంలో వర్షాకాలం శ్రావణ మాసంలో జరుగు సూర పాపయ్య దేవునికి గ్రామంలోని మహిళలు ఉపవాసంతో బోనాలు వండి సమర్పించుతారు. అట్లాంటి విశిష్ట కలిగిన దేవుని గడ్డకు మహిళలు ఇబ్బందికరంగా ఉన్నందున ఉప సర్పంచ్ ఎన్నికలో భాగంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం చిన్నకోర్పోల్ గ్రామ ఉప సర్పంచ్ తొగరు వెంకన్నమొరం పోయించడం జరిగింది. గ్రామ ప్రజలంతా నన్ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా ఆ దేవుని దగ్గర కాంక్రీట్ తో గచ్చు చేయిస్తానని, ఒప్పుకోవడం జరిగింది.అందులో భాగంగా గ్రామ సర్పంచ్ బానోతు అనిత- బద్రు తో కలిసి ఈ ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే త్వరలోనే కాంక్రితో గచ్చు చేయిస్తానని మాట్లాడడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ మరియు గ్రామపంచాయతీ కరోబార్ పిట్టల రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌ను కలిసిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు- మంగమ్మ-శ్రీను నాయక్



తొలి అక్షరం/నెక్కొండ జూన్ 16: వరంగల్ జిల్లా నర్సంపేట కు కొత్తగా నియమించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీను నాయక్ మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జి.నవీన్,గ్రామ పెద్దలు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

# ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం నియమ, నిబంధనలు పాటించనట్లయితే చర్యలు తప్పవు

- నెక్కొండ విద్యాశాఖ అధికారి భుక్య రవికుమార్



తొలి అక్షరం/నెక్కొండ జూన్ 16:వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు నెక్కొండ మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాల లకు నిబంధనలు పాటించాలని సూచించారు.వీటిలో1. సీబీఎస్సీ అనే సిలబస్ ఏ ప్రైవేట్ యాజమాన్యానికి అనుమతి లేదని, యాజమాన్యాలు అసత్య ప్రచారాన్ని చేయరాదని, ఒకవేళ నిర్ధారణ జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడును.2. ఫీజు వివరాలను తప్పనిసరిగా పాఠశాల నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలి.3. పాఠశాల బోర్డుల పైన టెక్నో ,డీజీ వంటి పేర్లు పేర్కొనరాదు.4. పాఠశాల యొక్క పరిసర ప్రాంతాల లో మత్తు పదార్థాలకు అసాంఘిక అంశాలకు దూరంగా ఉండే విధంగా చూడాలని తెలియజేశారు5. పిల్లలకు యూనిఫాం, నోట్ బుక్స్, షూస్ విక్రయించరాదు.6. పాఠ్యపుస్తకాలు కేవలం ఎమ్మార్పీ (గరిష్ట విక్రయ ధర) పరిధిలోని డీఈవో అనుమతి ప్రకారమే విక్రయించాలి7. పై విషయాలు యాజమాన్యాలు తప్పకుండా పాటించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల యజమాన్యం విద్యాశాఖ అధికారి భుక్య రవికుమార్ ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# అలంకానిపేటలో చెరువు కట్ట మరమ్మతు పనులను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



తొలి అక్షరం/నెక్కొండ జూన్ 16: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నర్సంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, అలంకానిపేట ఊరు చెరువు కట్ట మరమ్మతుల కోసం 7 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.ఈ పనులను టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ ఆధ్వర్యంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్ అలంకానిపేట సర్పంచ్ రాంపెల్లి నిరోష శ్రావణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తున్నాం. చెరువు కట్ట బలోపేతం కావడం వల్ల సాగునీటి ఇబ్బందులు తొలగి, భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్ సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులు ఎడ్ల కృష్ణయ్య, ఎడ్ల సురేందర్, మాజీ సర్పంచ్ ఎడ్ల కిష్టయ్య, వార్డు సభ్యులు చీకటి వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కోలా నరేష్, రామాలయ కమిటీ వైస్ చైర్మన్ చీకటి సుమన్, మైల వెంకన్న, మాజీ ఎంపీటీసీ మాదాసు రామ్మూర్తి, సముద్రాల మల్లయ్య, కొమ్ము ఎల్లయ్య తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు బోడుప్పల్‌లో విద్యుత్ లైన్ల అత్యవసర నిర్వహణ పనులు

**- పలు కాలనీల్లో విడతల వారీగా సరఫరా నిలిపివేత**

**- ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈ వేణుగోపాల్ విజ్ఞప్తి**

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్16: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత (పిఎంఐ), సబ్‌స్టేషన్ అత్యవసర నిర్వహణ పనుల కారణంగా బుధవారం నేడు బోడుప్పల్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సెక్షన్ ఆపరేషన్స్ సహాయ ఇంజనీర్ (ఏఈ) ఎన్. వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ఏయే ప్రాంతాల్లో.. ఏ సమయంలో అంటే?**

**ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంటల వరకు:**

11 కేవీ అంజనేయనగర్ ఫీడర్ పరిధిలోని ద్వారకా నగర్ ఫేజ్-1,ఫేజ్-2, కేశవనగర్, గాయత్రినగర్, అంజనేయనగర్, ఉదయలక్ష్మీనగర్ కాలనీలు.

**మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు:**




11 కేవీ బృందావన్ కాలనీ ఫీడర్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ,సాయి మారుతీనగర్, ఉదయలక్ష్మీనగర్, కేశవనగర్ కాలనీలు.

**వినియోగదారులకు ఏఈ విజ్ఞప్తి (జాగ్రత్తలు):**

విద్యుత్ నిలిపివేత సమయాలను దృష్టిలో ఉంచుకుని గృహిణులు,వ్యాపారస్థులు తమ రోజువారీ పనులను, ముఖ్యంగా నీటి మోటార్లు వేసుకోవడం వంటి పనులను ముందే పూర్తి చేసుకోవాలి.ఇన్వర్టర్లు, మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసి ఉంచుకోవాలి.సిబ్బంది లైన్లపై పనులు చేస్తున్నప్పుడు ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు విద్యుత్ స్తంభాల వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలి.విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తయ్యేలా వినియోగదారులు సిబ్బందికి సహకరించాలి అని ఏఈ వేణుగోపాల్ కోరారు.

# తెలంగాణ అమరవీరుల స్మారకం అమరజ్యోతిని సందర్శించిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ

**ఈనెల 23వ తేదీ నుండి దశల వారీగా ఉద్యమకారుల గుర్తింపుకు సంప్రదింపులు..**

**ఆన్లైన్ ,ఆఫ్ లైన్ ద్వారా సలహాలు సూచనలు స్వీకరిస్తామని తెలిపిన కమిటీ**



తొలి అక్షరం/హైదరాబాద్ జూన్ 16: హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారకం అమరజ్యోతిని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా అమరజ్యోతి ప్రాంగణంలో నిర్మించిన వివిధ గదులను పరిశీలించిన కమిటీ సభ్యులు, ప్రత్యేకంగా ఆడియో-విజువల్ రూమ్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం కమిటీ చైర్మన్ కే. కేశవరావు నేతృత్వంలో అమరజ్యోతి కేంద్రంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఈ నెల 23వ తేదీ నుండి అమరజ్యోతి కేంద్రంగా వివిధ వర్గాలతో సంప్రదింపులు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. ఇందులో విద్యార్థి జేఏసీ ప్రతినిధులు, కళాకారులు, రచయితలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అడ్వకేట్లు, డాక్టర్స్ తదితర వర్గాలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు,

సూచనలు స్వీకరించనున్నారు. 2001 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ప్రజా సంఘాల ఉద్యమకారులు, ఉద్యమకారుల సంక్షేమ కమిటీలు మరియు ఇతర వర్గాలతో రాజకీయాలకు అతీతంగా విస్తృత స్థాయిలో చర్చలు జరిపి ఉద్యమకారుల గుర్తింపుకు అవసరమైన సూచనలు, సలహాలను దశలవారీగా సేకరించాలని కమిటీ నిర్ణయించింది.ఈ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానాల్లో సూచనలు స్వీకరించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, ఆఫ్‌లైన్ విధానంలో ఉద్యమకారులు తమ ప్రతినిధ్యాలు సమర్పించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి, అందిన అభిప్రాయాలు, వివరాలను నమోదు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

